# మర్కాజి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి





- పిడిఎస్యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి డిమాండ్

హన్మకొండ, జులై 03 (తీన్మార్ న్యూస్):

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్కాజి ప్రభుత్వ పాఠశాలలో విద్యారంగా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ మర్కాజి ప్రభుత్వ పాఠశాల సమస్యల వలయంగా ఉందనీ పాఠశాలలో కనీస అవసరాలైన త్రాగునీరు, పరిశుద్యం, మరుగుదొడ్ల సౌకర్యాలు లేవన్నారు. విద్యార్థులకు అందించే రోజువారీ మధ్యాహ్న భోజనంలో పురుగులున్నటువంటి ఆహారం పెడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై డి.ఈ.ఓకి సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించిన డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓ లు పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి సమస్యలు తెలుసుకున్న డీఈవో తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు ఇవ్వడమైంది. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ, అలాగే మర్కాజి పాఠశాలలో మిషన్ భగీరథ మంచి నీటి కలెక్షన్ ఇచ్చిన రోజు స్థానిక ఎమ్మెల్యే మరల నేను పాఠశాల పర్యటనకు వచ్చిన రోజు ఇదే మిషన్ భగీరథ మంచి నీటిని తాగుతానన్నారు. కానీ, ఇప్పటివరకు భగీరథ మంచినీటి కనెక్షన్ అనేది ప్రారంభానికి పరిమితమైందే తప్ప విద్యార్థుల దాహార్తిని తీర్చలేక పోయిందని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్కాజి పాఠశాలలో మిషన్ భగీరథ నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్ష కార్యదర్శులు రంజిత్,శివ జిల్లా నాయకులు మహేష్, ముస్రాఫ్, రితిక్, చందులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్



ములుగు, జులై 03 (తీన్మార్ న్యూస్):

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (64) దరఖాస్తులు రాగా, అందులో (30) రెవెన్యూ శాఖకు, (6) 2 బిహెచ్ కే, (4) పెన్షన్, (24) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, డి వై ఎస్ ఓ వెంకటరమణ చారి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ల్యాండ్ సర్వే అధకారి, రాజ నర్సయ్య, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, జులై 03 (తీన్మార్ న్యూస్):



ప్రతి ఈవీఎంనూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలోని ఈవిఎం గోదాంలో రానున్న ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీని (ఫస్ట్ లెవెల్ చెకింగ్), ఈవీఎంలను భద్రపర్చే తీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీని ఈవీఎంల గోడౌన్‌లోకి వెళ్లి ఈవీఎం బ్యాలెట్ యూనిట్ (బీయూ), కంట్రోలింగ్ యూనిట్ (సీయూ), వీవీ పాట్ యంత్రాలను మొదటి దశలో పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన ఈవీఎంలను వేరుగా భద్రపర్చే విధానాన్ని, భద్రతా సిబ్బంది నిబంధనలను, బ్యారికేడింగ్ విధానాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వాటిల్లో ఏ దశలోనూ ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్ ఎన్నికల విభాగం డిటిలు అనిస్ ఫాతిమా బేగం, మల్లేశ్వర రావు, చైతన్య, మమత తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో రెవిన్యూ అతిథి గృహంను ప్రారంభం

- రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు, జులై 03 (తీన్మార్ న్యూస్):



సోమవారం మేడారంలో 1 కోటి 25 లక్షల నిధులతో నిర్మించిన రెవిన్యూ అతిథి గృహంను రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పి చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి,ఐటిడిఏ పీ ఓ అంకిత్, ఓఎస్ డి అశోక్ కుమార్, గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యుడు అజ్మీరా సీతారాం నాయక్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- రిజిస్ట్రేషన్ దారులకు మొక్కలు అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

భూపాలపల్లి, జులై 03 (తీన్మార్ న్యూస్):

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని,ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సోమవారం వివాహ రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన నూతన దంపతులకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సర్టిఫికేట్ తో పాటు మొక్కలు అందించారు. మారుతున్న జీవన విధానంలో చెట్లు అంతరించిపోయాయని, దీంతో వాతావరణంలో కాలుష్యం పెరిగి అనారోగ్యాల భారిన పడుతున్నారని అన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని తస్లీమా అన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి






- ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

హన్మకొండ, జులై 03 (తీన్మార్ న్యూస్):

అధిక మొత్తంలో జిల్లాలో విద్యార్థుల నుండి ఫీజుల దోపిడీ చేసిన ప్రైవేట్ విద్యా సంస్థల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. సోమవారం ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ వద్ద ప్రైవేట్ విద్యాసంస్థలు పేద విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టడం జరిగింది. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ మరియు ప్రైవేటు కళాశాలలో ఏసి నాన్ ఎసి పేర్లతో విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ప్రవేటు యాజమాన్యాలతో కుమ్ముక్కై విద్యార్థి తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు తోకలు అంటిపెట్టుకొని విద్యార్థులలో మోసం చేస్తున్నా కానీ విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించట్లేదో చెప్పాలని అన్నారు. జిల్లాలో అధిక మొత్తంలో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల మీద పోరాటం చేస్తామని మంద నరేష్ అన్నారు స్థానిక మంత్రి మరియు ఎమ్మెల్యేలు స్పందించి ప్రైవేటు యాజమాన్యాల పైన చర్యలు తీసుకోకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు అనంతరం హనుమకొండ కలెక్టర్ ని కలిసి ప్రవేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్ హెచ్ భగత్ పగిడిపల్లి పవన్ గౌడ్ మధు వినయ్ శివ ప్రసాద్ కార్తీక్ కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయానికి అరకిలో వెండి వితరణ



మక్తల్, జూలై 03(తీన్మార్ న్యూస్):

మక్తల్ పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయానికి వట్టం శేఖరయ్య దంపతులు అరకిలో వెండి వితరణ చేశారు. సోమవారం గురుపూర్ణిమ సందర్భంగా. స్వామివారికి 36వేల రూపాయల విలువ చేసే అర కిలో వెండి హారతి పళ్లెం ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు. వట్టం శేఖరయ్య దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో వట్టం పుష్పవతి, వట్టం వెంకటేష్, వట్టం లావణ్య, వట్టం రతన్ కుమార్, వట్టం ప్రదీప్, వట్టం సత్యరవి, వట్టం శ్రీనివాస్, వట్టం వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.


# నేడు ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం

ముక్తల్, జూలై 03(తీన్మార్ న్యూస్):

లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో కందూర్ రామ్ రెడ్డి కంటి ఆస్పత్రి సౌజన్యముతో. ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో. మంగళవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు 50 సంవత్సరాల వయసు పైబడిన వారికి (ఆధార్ కార్డు లో ఉన్న వయసు ఆధారంగా) ఉచిత కంటి పరీక్షలు, ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయబడును. కావున కంటిచూపు గాని, కంటికి సంబంధించిన ఏవైనా వ్యాధులు ఉంటే మా లయన్స్ సేవ భవనం నందు పరీక్ష చేసుకోగలరని అధ్యక్షుడు సూగురు జైపాల్ రెడ్డి తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9440297998, 9346858699, 8074091336, 9398010382 సంప్రదించాలని కోరారు. ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కంటి ఆపరేషన్ చేసుకునేందుకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ , ఫోన్ నెంబర్లు తీసుకొని రావాలని సూచించారు.

# జర్నలిస్టులపై దాడి చేసిన ఇసుక మాఫియా వారిని కఠినంగా శిక్షించాలి

- నాజా జాతీయ అధ్యక్షులు బుద్ధారం మురహరి
- నాజా ఆధ్వర్యంలో ఎస్పీ కలెక్టర్ కు వినతిపత్రం
- ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ కలెక్టర్



పెబ్బేరు, జూలై 03(తీన్మార్ న్యూస్):

మీడియా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని ప్రకృతి సంపదను దోచుకుంటున్న వారిపై వార్త రాసిన కలం నిఘా జర్నలిస్ట్ చిరంజీవిపై మరియు బీటివి రిపోర్టర్ బుచ్చన్న పై ఇసుక మాఫియా దాడి చేయడం, హత్యాయత్నం చేయడం, హేయమైన చర్య అని నాజా జాతీయ అధ్యక్షుడు బుద్ధారం మురహరి అన్నారు. ఈ సందర్భంగా నాజా ఆధ్వర్యంలో కలెక్టర్ ఎస్పీలకు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు ఇసుక మాఫియా వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకొని ప్రకృతి సంపాదన అన్యాయంగా దోచుకునే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాజా అధ్యక్షుడు బుద్ధారం మురహరి మాట్లాడుతూ జర్నలిస్టుల స్వేచ్ఛకు ఎంతటి వారైనా అడ్డొచ్చిన ఊపేకించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయానిది చెక్కుల పంపిణీ

ముధోల్ :

నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని లింబా (కె) గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు సీఎం సహాయానిది చెక్కులను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ముత్యం రెడ్డికి 65 వేలు, రేణుక బాయికి 9500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ అశోక్ రెడ్డి, సర్పంచ్ ఆనంద్ రావు, ఎంపిటిసి గిరీష్, నాయకులు పాల్గొన్నారు.

# అనుపమ రైస్ డిపో షాప్‌ను ప్రారంభించిన నాయిని





**హన్మకొండ, జూలై 03(తీన్మార్ న్యూస్):**

పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్ కాజిపేట్ దర్గా సెంటర్ లో లెంకలపల్లి రామకృష్ణ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన అనుపమ రైస్ డిపో ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కే.అమర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, మాజీ కార్పోరేటర్ బర్ల యాకుబ్, డివిజన్ నాయకులు మట్టెడ కుమార్, శ్రీనివాస్ యాదవ్, ఎల్. రవి, మౌసం అహ్మద్, ఇంతియాజ్, ఎం. వేణు. ఎల్. శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి, చర్చి, మజీద్‌కు విరాళాలు అందించిన ఎమ్మెల్యే కందాళ





**కూసుమంచి,జూలై 03(తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో చర్చీ, మసీద్, కుల ఆరాధ్య దేవాలయాల నిర్మాణం కొరకు రూ. 13,00,000/- రూపాయల విరాళాలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అందించారు. జీళ్ళ చెరువు గ్రామంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయంకు 3 లక్షలు కూసుమంచి బైబిల్ మీషన్ చర్చ్ 3 లక్షలు, గంగబండ తండా బొడ్రాయికి 4 లక్షలు, జుజ్జుల్ రావుపేట మసీద్ 1లక్ష , కూసుమంచి ఎస్సి శ్మశానవాటికకు 2 లక్షలు మొత్తం రూ. 13,00,000/- రూపాయల విరాళాలను ఆయా ఆలయ నిర్మాణ కమిటీలకు అందించారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, వేముల వీరయ్య, ఎండీ ఆసిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, జూలై 03(తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంకు సంబంధించిన 52 మంది లబ్దిదారులకు రూ. 20,26,500/- లక్షల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా లబ్ధిదారులకు స్వయంగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అందించారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, వేముల వీరయ్య, ఎండీ ఆసిఫ్ పాషా, మలీదు వెంకన్న, సర్పంచ్ పద్మా వెంకటరెడ్డి, ఎంపిటిసి రాంరెడ్డి, వడిత్యా బాలకృష్ణ, చాట్ల పరశురామ్, కొక్కిరేణీ సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా విత్తే విధానంపై క్షేత్రస్థాయి పరిశీలన



**కూసుమంచి, జూలై 03(తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో కట్ట అనిల్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో సీడ్ కం ఫర్టి డ్రిల్ ద్వారా 8 ఎకరాలలో నేరుగా విత్తేటటువంటి వరిసాగు విధానాన్ని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారు పోసుకొని రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించడం శ్రేయస్కరం అని సూచించారు. ఈ విధానం ద్వారా నారు పెంచే పని లేనందున పంటకాలం 20 రోజులు ముందుకు వస్తుందని నాటు పెట్టి పని లేనందున కూలీల కొరతను అధిగమించవచ్చని, అంతేకాకుండా పెట్టుబడిలో ఎకరానికి రూ. 7,000/- నుండి రూ. 8000/- రూపాయల వరకు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. మిగిలిన రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, రైతులు పాల్గొన్నారు.

# 60 ఏండ్ల కలను సాకారం చేసిన గొప్ప పోరాట యోధుడు సీఎం కేసీఆర్

● దాస్యం వినయ్ భాస్కర్

**హన్మకొండ, జూలై 03(తీన్మార్ న్యూస్):**

హరిత హోటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో పాటు పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వారితో పాటు కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో మాట్లాడుతూ 60 ఏండ్ల కాలను సాకారం చేసిన గొప్ప పోరాట యోధుడు సీఎం కేసీఆర్ అని అన్నారు..నేడు తెలంగాణలో ఒకవైపు సంక్షేమం - మరోవైపు అభివృద్ధి జరుగుతోందని, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు తెలంగాణలో కొనసాగుతున్నాయి. దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వాన్ని మెచ్చుకుంటోంది. కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక వారి కుటుంబ సభ్యులపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్నారు. కేసీఆర్ మంత్రివర్గ సభ్యులపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు. నిన్న ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ సభను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. సభ వేదికపైనే కాంగ్రెస్ నాయకులు కొట్లాడుకున్నారు..కాంగ్రెస్ నాయకులవి చిల్లర ఆరోపణలు, కాంగ్రెస్, బీజేపీలు రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం, దగా చేశాయి. రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, అమలు కాని హామీలను చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరని, తెలంగాణలో దాదాపు 1.5 లక్షల మందికి పోడు పట్టాలు ఇస్తున్న ఘనత కేసీఆర్ అని, రైతులకు కాంగ్రెస్ చేసిందేం లేదన్నారు. కేసీఆర్ అప్ కీ బార్ కిసాన్ సర్కారుతో దేశం కోసం బయలుదేరారు. 40 ఏండ్ల పోరాటమైన ఉమ్మడి జిల్లాలకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, ఉక్కు ఫ్యాక్టరీ పై 9 ఏండ్లలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు పోరాడలేదని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విభజన చట్టంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదో స్పష్టత ఇవ్వలేదు బీజేపీ నాయకులకు చట్టాలపై, న్యాయంపై ఎటువంటి గౌరవం ఉన్న విభజన హామీలను నెరవేర్చాలి, ప్రధాని వరంగల్ వచ్చేలోగా కోచ్ ఫ్యాక్టరీపై ప్రకటన చేయాలని అన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ తయారీ యూనిట్ ఏర్పాటుపై అనుమానులున్నాయి. మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పిటికే అమ్ముతోందని, రైల్వేను సైతం ప్రవేట్ పరం చేస్తోంది. ఈ నేపథ్యంలో వ్యాగన్ తయారీ పరిశ్రమ కేవలం ఎన్నికల స్టంట్ గా భావించాల్సివస్తోందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ విషయంలో బీజేపీ రోజుకో మాట, పూటకో తీరుగా వ్యవహరిస్తోందని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఏ విధంగా అయితే మాట్లాడిందో రానున్న రోజుల్లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై నిర్లక్ష్యంగా వ్యవహరించదని నమ్మకం ఏంటనీ, కేంద్రం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామంటే ఎన్ని ఎకరాలైన ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రెడీగా ఉన్నదని, కోచ్ ఫ్యాక్టరీపై 8 తారీకులోపు బీజేపీ ప్రకటించకపోతే మళ్లీ బీజేపీ తెలంగాణ ప్రజలను మోసం చేసినట్లే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ప్రకటన రానిపక్షంలో ప్రజల తరపున, ప్రజా సంఘాలతో కలిసి పోరాడుతామని, తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన రానున్నది మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఈ సందర్బంగా తెలియజేశారు.



# పోడుభూమి పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ, జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు



**తాడ్వాయి, జులై 03 (తీన్మార్ న్యూస్):**

తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ జడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్, వెంకటాపూర్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మండలంలోని ఇంచన్ చెరువుపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు 1. అజ్మీర రాధ. 2. సభావాత్ మంగు. 3. ఆర్మావత్ గోజి. 4. లావుడియా సురేందర్. 5. సభావాత్ యశోద. 6. లావుడియా సారమ్మ. 7. జాటోత్ పావని. 8. లావుడియా హుస్సేన్. 9. గుగులోత్ షాంపూల 10. బానోత్ రమేష్. 11. లావుడియా కర్ణ. 12. భూక్య సోటి. వీరందరికీ ఫోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు సంతోషంగా పాస్ పుస్తకాలు తీసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పాసుపుస్తకాలు ఇవ్వటమే కాక రైతుబంధు కూడా ఇస్తున్నారని పోడు భూమి విషయంలో ఫారెస్ట్ వారు పెట్టిన కేసులు కూడా ఎత్తివేయాలని అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని దేశానికి మన తెలంగాణ ఆదర్శమని ఎన్నికలు వస్తున్న తరుణంలో మాయమాటలు తిప్పేందుకు కొందరు వస్తారని వారు వచ్చినప్పుడు గట్టిగా నిలదీయాలని రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంట్ మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని 200 ఉన్న పెన్షన్ను 2000 చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్క రమేష్ పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ నరసాపూర్ ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవ రెడ్డి వెంకటాపూర్ ఎమ్మార్వో మంజుల రైతు బందు మండల కమిటీ సభ్యులు అజ్మీర కమల శ్రీనివాస్ నాయక్ పార్టీ నాయకులు బొచ్చు సమ్మయ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**భూపాలపల్లి, జులై 03 (తీన్మార్ న్యూస్):**

సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆకాంక్షించారు. గురుపౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రం కృష్ణ కాలనీలోని సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం సాయిబాబా ఆలయంలో నిర్వహించిన కార్యక్రమానికి తస్లీమా హాజరై మాట్లాడుతూ భగవంతుడి కృప ప్రతి ఒక్కరిపై ఉంటుందని,నియమ నిష్ఠతో ఉంటూ ఆశీస్సులు పొందాలని, సబ్ కా మాలిక్ ఏక్ హే దేవుడు ఒక్కడే కానీ రూపాలు వేరని తస్లీమా అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తస్లీమాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# 2 లక్షల విలువచేసే వీల్ చేర్ అందజేత


**వరంగల్ తూర్పు నియోజక వర్గం, జూలై 03(తీన్మార్ న్యూస్) :**



తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా కండరాల బలహీనత తో బాధపడుతున్న వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పోచంమైదాన్ కు చెందిన మహమ్మద్ ఖాజా మోహిన్(99%) మరియు అదే ప్రాంతానికి చెందిన రఘురాం 90% వైకల్యంతో బాధపడుతుండగా వారికి తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా సుమారు రెండు లక్షల విలువగల రెండు ఎలక్ట్రానిక్ వీల్ చైర్ లను నేడు శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు ఎనమాముల మార్కెట్ మాజీ చైర్మన్ తుమికి రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కొంతం తార మోహన్, జెడ్ఆర్సిసి మెంబెర్ చింతాకుల అనిల్, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం

**పెబ్బేరు, జూలై 03(తీన్మార్ న్యూస్):**



అషాడ శుద్ధ పూర్ణిమ, వ్యాసపూర్ణిమ గురుపౌర్ణమి ని పురస్కరించుకొని పెబ్బేరు శ్రీ శిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సాయిబాబా అభిషేకం, అలంకరణ, గణపతి హోమం, మన్యుసూక్త హోమం, సామూహిక సాయి వ్రతం, ప్రత్యేక పూజలు. భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాయిబాబా ఆలయం నుండి పెబ్బేరు పురవీధుల్లో భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ సాయిబాబా విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గురురాజా చార్యులు, నవీన్ చార్యులు, సాయి సేవా సమితి సభ్యులు దరూర్ శ్రీనివాసులు, హనుమంతు రెడ్డి, శ్రీధర్ శెట్టి, మేకల యల్లయ్య, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, బాలవర్ధన్, రామకృష్ణ, వెంకట్రామిరెడ్డి, అంజి, శ్రీనాథ్, రమేష్, విజయకుమార్ రెడ్డి, కిషోర్, ప్రేమ్ కుమార్, పరమేష్, బాలరాం, వంట మాస్టర్ శేఖర్, బాలకృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాస్థాయి మాల ఆత్మీయ చైతన్య సదస్సు






**దేవరకొండ, జూలై 03(తీన్మార్ న్యూస్):**

నలగొండ జిల్లా, దేవరకొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో మాలమహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి ల అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన మాలలను అన్ని రంగాల్లో ముందుండే విధంగా చైతన్య పరిచేందుకు రాష్ట్రంలోని అన్ని మాల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన మాల జేఏసీ ఆధ్వర్యంలో మొదటి జిల్లాస్థాయి మాల ఆత్మీయ చైతన్య సదస్సు నల్గొండ జిల్లా, దేవరకొండ పట్టణంలో జులై 5 బుధవారం ఉదయం 10 గంటల కి నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థిక, రాజకీయ, సామాజిక, సంక్షేమ రంగాలలో మాలలు చైతన్య పరచడమే ఈ సమావేశం ముఖ్యఉద్దేశం అన్నారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కోకన్వీనర్ డాక్టర్ చిక్కుడు గుండాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని మాల సంఘాల నాయకులు పాల్గొంటారని అన్నారు. కావున నల్గొండ జిల్లా, అన్ని డివిజన్, అన్ని నియోజకవర్గ, మండల, గ్రామాల మాలలందరూ తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ అంబేద్కరిస్ట్, బహుజనవాది డాక్టర్ యేకుల రాజారావు, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగటి జోసెఫ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్, దేవరకొండ డివిజన్ సైదులు, డివిజన్ ఉపాధ్యక్షులు కోరెక్క చేన్నయ్య, చలచిమల పర్వతాలు, చేరుకున్న మండల అధ్యక్షులు బత్తుల వినోద్, పి.ఏ పల్లి మండల అధ్యక్షులు రెడ్డి, మల్ల రవి, చందంపేట మండల అధ్యక్షులు గోకమల్ల ఆంజనేయులు, నేరేడుగొమ్ము మండల ప్రధాన కార్యదర్శి భయ్యా తిరుమలేష్, కందుకూరు గ్రామ ఉపాధ్యక్షులు మేకల చెన్నయ్య, నియోజకవర్గ యువజన అధ్యక్షులు యేకుల అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



**గుండాల, జూలై 03(తీన్మార్ న్యూస్):**

మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ ఆషాఢ శుద్ధ పూర్ణిమని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమ అంటారు అని అన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదే, ప్రత్యేక పూజలు క్షీరాభిషేకం శతఘటభిషేకం పుష్పార్చనలు నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకుతీర్ధ ప్రసాదాలు అందజేశారు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి కుంచాల సుశీల గుండాల గ్రామ సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, బాబా ట్రస్టు సభ్యులు సభ్యులు డా.కృష్ణ సూదగాని రామచంద్రయ్య గౌడ్, పొడిచేటి ఎంకన్న సిద్ధా రెడ్డి, నరసింహారెడ్డి, రాస్కమల శేషాద్రి, శ్రీనివాస్, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావం ఉట్టిపడేలా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**రాజాపేట, జూలై 03(తీన్మార్ న్యూస్):**



మండల కేంద్రంలోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి పురస్కరించుకొని నంగునూరు కృష్ణమూర్తి గుప్తా దంపతుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తి భావం ఉట్టిపడేలా కొనసాగాయి భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చల్లంగా దీవించు స్వామి అని వేడుకున్నారు. ఆలయ పురోహితులు చేస్తున్న సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కనుల విందుగా తిలకించి భక్తి పరవశంతో ఉప్పొంగిపోయారు. సత్యనారాయణ స్వామి వ్రతం కొనసాగినంత సేపు ఆలయంలో భక్తులతో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన





- కాంగ్రెస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక

**కూసుమంచి, జూలై 03(తీన్మార్ న్యూస్):**

పాలేరు నియోజవర్గం, కుసుమంచి మండలం, ముత్యాలమ్మ గూడెంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. అనంతరం ముత్యాలమ్మ గూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలక్రిష్ణ రెడ్డి, ఎంపిటిసి ఉడుగు జ్యోతి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు మలీడు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలి






- రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ
- కలెక్టర్ ఆఫీస్ ముందు శాంతియుత నిరాహార దీక్ష
- కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**ఇబ్రహీంపట్నం, జూలై 03(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ శివరాత్రి ఐలమల్లు ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం మంజుల నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దేరంగుల రూప మహేశ్వరి పాల్గొని చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ఆఫీస్ ముందు శాంతియుత నిరాహార దీక్ష నిర్వహించి, అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ విచ్చేసి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా మా వడ్డెర్ల స్థితిగతులు మారడం లేదు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెర కులాన్ని గుర్తించి మాకు న్యాయబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలని, మా వడ్డెర్ల స్థితిగతులపై అధ్యయనం చేసి, వడ్డెర కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్టిలో చేర్పించేదిశగా వడ్డెర ఎస్టి డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందిస్తారని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసారు. అదేవిధంగా బీసీ కులవృత్తుల లోన్లు అర్హులైన వడ్డెర కుటుంబాల అందరికీ ఇవ్వాలని, ఉప్పల్ బాగాయత్ లో నిర్మించబోతున్న వడ్డెర్ల ఆత్మగౌరవ భవనాన్ని 5.కోట్లతో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి వడ్డెర జాతికి అంకితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బాలపురం మండల అధ్యక్షుడు గండికోట యాదయ్య, గండికోట వెంకటేష్, కందుకూరు మండల అధ్యక్షుడు దేరంగుల విటల్, శంకర్పల్లి మండల అధ్యక్షుడు ఆలకుంట వెంకటేష్, బాలాపురం మండల మహిళా అధ్యక్షురాలు కోమలి అంజలి, జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, పెద్దలు, యువకులు, మహిళలు, కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## కొంగరకలాన్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్

**ఇబ్రహీంపట్నం, జూలై 03(తీన్మార్ న్యూస్):**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఆదిబట్ల మున్సిపాలిటీ, కొంగరకలాన్ గ్రామంలో, గురుపౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాథ ఆలయ ధర్మకర్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకొలు రవీందర్ రెడ్డి ఆహ్వానం మేరకు సోమవారం రోజు సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అదిబట్ల మున్సిపాల్ వైస్ చైర్మన్ కలమ్మ జంగయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ వెంకటేష్, మహేందర్ గౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## యాచారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ యువ సమ్మేళన సన్నాహక సమావేశం

- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు
- పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామన్న నాయకులు
- యువ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపు
- యాచారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్



**యాచారం, జూలై 03(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు జులై 5వ తేదిన యువసమ్మేళనానికి భారీ గా తరలిరావాలని యాచారం మండల పార్టీ నాయకులు, నియోజకవర్గ యూత్ నాయకులతో పెద్ద ఎత్తున సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. జూలై 5వ తేదిన ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో జరిగే యువ సమ్మేళనానికి యాచారం నుండి 800 బైకులతో పెద్ద సంఖ్యలో బయలు దేరి ప్రతిపక్షాలకు వనుకు పుట్టేవిధంగా బైక్ ర్యాలీ తో బలుదేరాలని యాచారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ్చ బాషా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జెర్కోని రాజు, నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకులు నిట్టు జగదీష్ లు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ తలారి మల్లేష్, యాచారం మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు జాని, పెద్దపెద్ద శ్రీ శైలం, జిల్లా నాయకులు కల్లూరి శివ, కాజు, ఆనంద్ అందె, దను, బన్నే శ్రీశైలం, అందె అమరేందర్, వెంకటేష్, జనార్ధన్, సంపత్, శివ, కల్లూరి గోపి, శ్రీకాంత్, వంశీ, నిషార్, రమేష్ పెరుమాండ్ల, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ముఖ్యులు, వివిధ గ్రామాల యూత్ నాయకులు, తధితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చిరుమర్తి





**నకిరేకల్ ప్రతినిధి, జూలై 03(తీన్మార్ న్యూస్):**

రామన్నపేట ప్రెస్ క్లబ్ నూతనంగా ఎన్నికైన కమిటీ కి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి స్టేజి దగ్గరలో గల శ్రీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ను నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కలువగా, ప్రతి ఒక్క సభ్యుడికి కరచాలనం చేసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లవణం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్, గౌరవ అధ్యక్షులు తెల్సూరి మల్లేశం, గౌరవ సలహాదారులు కొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు జినుకల శ్రీనివాసులు, కోశాధికారి ముత్యాల రమేష్, సహాయ కార్యదర్శి మద్దెగల్ల నర్సింహా, సభ్యులు నాగటి యాదయ్య, రాజు,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు ఉద్యమించాలి





- కిక్కిరిసిన కలెక్టరేట్
- పేదలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు
- ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- లేదంటే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతాం
- కలెక్టరేట్ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూలై 03(తీన్మార్ న్యూస్):

ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద ఐదు లక్షలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పేదలు పోరు బాట పట్టారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న పేదలు భారీగా తరలివచ్చారు. ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే నినాదంతో కలెక్టరేట్ ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సమస్యలను పరిష్కరించకుండా విస్మరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది పేదలు ఇల్లు, స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ల కోసం ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నారని అయినా ఆ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఆరోపించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ప్రకటించారని గుర్తు చేశారు. కట్టిన కొన్ని ఇండ్లనైనా పేదలకు పంచలేదని వృధాగా ఉండి పోయాయని పేర్కొన్నారు. ఎక్కడైతే డబల్ బెడ్ రూములు పూర్తయ్యాయి అక్కడ కావలసిన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి పేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సొంత స్థలాలు నా పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షలు ఇస్తానని చెబుతోంది అది ఏ మాత్రం సరిపోవని ఐదు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఇస్తే కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 15 లక్షల రూపాయలతో పేదలు ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య కూడాతీవ్రంగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాలకు పైగా పోడు పట్టాల కోసం దరఖాస్తు చేస్తే 4.5 లక్షల ఎకరాల ఇస్తామని ప్రభుత్వంకొద్దిమందికి పోడుపట్టాలని పంపిణీ చేస్తున్నన్నారు. 1,50,000 మంది గిరిజన ఇతరులు కూడాపోడుపుల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారికి కూడా పోడుపట్టాలను అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ స్టార్ట్ అయినందున ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు 13700 కోట్ల రూపాయలకు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకుడబ్బులను చెల్లించాలనిపేర్కొన్నారు. అమ్మిన ధాన్యానికి సకాలంలో డబ్బులు అందక రైతులు వడ్డీ వ్యాపారస్తుల వద్ద డబ్బులు తీసుకొని అప్పులపాలవుతున్నారని ఆవేదన చెందారు. అంతేకాకుండా అసంఘటిత కార్మికులు, మున్సిపల్, పంచాయతీ, ఆర్టీసీ విభాగాలకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం సానుకూలంగా స్పందించిపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు అర్హులకు డబుల్ బెడ్రూంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఇండ్ల స్థలాలు, గృహ లక్ష్మీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు చెల్లించాలని జరుగుతున్న ఉద్యమానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం ఎంక్వయిరీ చేసిన భూమిని నేటికీ పంచలేదు అన్నారు. ఆ భూములను పల్లె ప్రకృతి వనాలు రైతు వేదికలకు డంపింగ్ యార్డులకు ఇతర అవసరాల కోసం వాడుకుంటూ పేదలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయలు సరిపోవని పెరిగిన ప్రస్తుత ధరలకు అనుగుణంగా 5 లక్షల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాకు వేలాది డబుల్ పెట్టుకుని మంజూరు చేసిన నేటికి పూర్తి కాలేదని పూర్తయి నాకు కొన్నింటిని కూడా ఎక్కడ పంపిణీ చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చాక డబల్ బెడ్ రూమ్లు కట్టిస్తామని పదేపదే చెప్పారని గుర్తు చేశారు. కుటుంబ సభ్యులు పెరిగి, పెరిగిన అద్దెలతో అద్దెలు కట్టలేని పరిస్థితులలో పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, సిహెచ్ లక్ష్మీనారాయణ, బొజ్జ చిన్న వెంకులు, వీ.వెంకటేశ్వర్లు, దండంపల్లి సరోజ, పోలబోయిన వరలక్ష్మి, మహ్మద్ సలీం, గంజి మురళీధర్, మల్లం మహేష్, కొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య, మురారి మోహన్, చెరుకు పెద్దలు, కుర్ర శంకర్ నాయక్, డి.రవి నాయక్, నాంపల్లి చంద్రమౌళి, నన్నూరి వెంకటరమణారెడ్డి, దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతంరెడ్డి, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, కర్నాటి మల్లేశం, పెంజర్ల సైదులు, నలుపరాజు సైదులు, మన్నెం బిక్షం, రొండి శ్రీను, శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఆడెపు శ్రీశైలం



యాదగిరిగుట్ట టౌన్, జూలై 03(తీన్మార్ న్యూస్):

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక శుభం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ హాజరయ్యారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా రాజపేట మండలం చెందిన ఆడెపు శ్రీశైలం నీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీశైలం మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు, మరియు జిల్లా కమిటీ సభ్యులకు రాజపేట మండల పద్మశాలి సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సమస్యలను పరిష్కరించేందుకు నా సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. పద్మశాలిలకు ఎల్లప్పుడూ ఉండగా ఉంటారని తెలిపారు.

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా డా.మురహరి



భువనగిరి, జూలై 03(తీన్మార్ న్యూస్):

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక యాదగిరిగుట్ట పట్టణంలో శుభం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ హాజరయ్యారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, చింతకింది మురహరి నీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది మురహరి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు మరియు జిల్లా కమిటీ సభ్యులకు ఆలేరు పట్టణ మరియు మండల పద్మశాలి సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సమస్యలను పరిష్కరించేందుకు నా సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. పద్మశాలిలకు ఎల్లప్పుడూ ఉండగా ఉంటారని తెలిపారు.

## ముస్లింల స్మశానవాటిక అభివృద్ధి కోసం 10వేలు లేవా?

- కాంగ్రెస్ నేత అవెస్ చిస్తీ డిమాండ్



భువనగిరి టౌన్, జూలై 03(తీన్మార్ న్యూస్):

పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న ముస్లిం మైనారిటీ ల స్మశాన వాటిక ఖబ్రస్తాన్ గేటు ధ్వంసం అయ్యి సంవత్సరాలు గడుస్తున్న భువనగిరి మున్సిపాలిటీ అధికారులకు ఎన్ని సార్ల వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదని యాదాద్రి భువనగిరి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ అవేస్ చిస్తీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అవెస్ చిస్తీ మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ వద్ద ముస్లిం ఖబ్రాస్తాన్ లో గేటు పెట్టించడాని కి ప్రభుత్వం వద్ద రూ.10,000/- రూపాయలు నిధులు కూడా లేవా అని భువనగిరి మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. స్మశాన వాటికకు గేట్లు లేకపోవడం వలన గొర్లు, బర్లు లోపలికి వెళ్లి అందులో గోరిలను ధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రెండు రోజుల్లో గేటువేయించకపోతే బిక్షాటన చేసి మరీ గేటు మేమే వేయించుకుంటామని అన్నారు. అలాగే స్మశాన వాటికలో హైటెన్షన్ ఎలక్ట్రిక్ పోల్స్ వేయడం పై మండి పడ్డారు.పవిత్రమైన స్మశాన వాటికలో ఉండే గోరిలు అన్ని కూడా ధ్వంసం అవుతాయని వెంటనే ఎలక్ట్రిక్ పోల్స్ వేయడాన్ని విరమించుకోవాలని అన్నారు.

## ఘనంగా రాజు జన్మదిన వేడుకలు













రాజాపేట, జూలై 03(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధికార ప్రతినిధి ఎర్రగోగుల రాజు జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజు కొండపోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, సట్టు తిరుమలేష్ మోత్కుపల్లి ప్రవీణ్, ఎర్రగోగుల జశ్వంత్, సంధిలా భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, బొంగుని ఉప్పలయ్య, జర్నలిస్టులు పెంట రమేష్, వార్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు

సూర్యాపేట టౌన్, జూలై 03(తీన్మార్ న్యూస్):

గురుపౌర్ణమి రోజున సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరికి లభించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం గురుపౌర్ణమి పండుగ సందర్భంగా సాయి నగర్ లోని సాయిబాబా ఆలయం నందు జరిగిన పూజ కార్యక్రమాలు, సాయి సత్యవ్రతం లో మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయిబాబా ఆలయం నందు ప్రతి సంవత్సరం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సవరాల సత్యనారాయణ కు, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు ఉదయం కాగడా హారతి, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు మంటపం మీదకు వెళ్లి దర్శనం చేసుకునే అవకాశం కల్పించారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పట్టణవీధులలో సాయిబాబా కన్నులపండువగా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి సాయిబాబాను దర్శించుకున్నారు. జమ్మిగడ్డలోని దత్త సాయి మందిరంలో కూడా సాయి సత్య వ్రతములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సవరాల సత్యనారాయణ, కార్యదర్శి కామ్లేకర్ శంకర్ లాల్, కోశాధికారి చలువాది రామారావు, గజ్జల మురళి కృష్ణ,అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాలి





- రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది
- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట టౌన్, జూలై 03(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రములో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ వ్యతిరేక శక్తులన్నీ పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కటై బిఆర్ ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఆశలతో ఉద్యమకారులు, యువత పోరాటాలు చేస్తే ఏర్పడిన తెలంగాణ రాష్ట్రములో కెసిఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేయడంతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజాదరణ పెరిగిందని, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, తెలంగాణ రాష్ట్రములో కూడ కాంగ్రెస్ పార్టీ కి ప్రజాదరణ పెరిగిందని, రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఆదివారం నాడు ఖమ్మం లో పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ఆరు లక్షల కు పైగా ప్రజలు హాజరయ్యారని, సభకు రాకుండా పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినప్పటికి ఖమ్మం సభ విజయవంతం అయిందని ఆయన అన్నారు. ఖమ్మం సభలో రాహుల్ గాంధీ సమక్షంలో, రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, భాస్కర్, నేరెళ్ళ మధు, ఇతర నాయకులను కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫి చేస్తామని, చేయూత పథకం ద్వారా అర్హులైన పేదలకు నాలుగువేల రూపాయల పెన్షన్ ఇస్తామని ఆయన చెప్పారు. సూర్యాపేట జిల్లా లో పెద్దఎత్తున అవినీతి జరుగుతుందని, బిఆర్ ఎస్ నాయకులు ఇసుక మాఫియా, భూ మాఫియా కు పాల్పడుతున్నారని ఆరోపించారు. మంత్రి జగదీష్ రెడ్డి అక్రమంగా వందల కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. సూర్యాపేట పట్టణంలో శాంతిభద్రతల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, యువకులు మద్యం మత్తులో హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీలోని అసమ్మతి నాయకులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో సూర్యాపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ యాభైవేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఇటీవల టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించబడిన సీనియర్ నాయకులు ధరావత్ వెంకన్న నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, గోదాల రంగారెడ్డి, కౌన్సిలర్ షఫి వుల్లా, ముదిరెడ్డి రమాణా రెడ్డి, నామా ప్రవీణ్, గట్టు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, నేరెళ్ళ మధు, భాషపంగు భాస్కర్, నంద్యాల నరేష్ రెడ్డి, రమేష్ నాయుడు, స్వామి నాయుడు, దొంతిరెడ్డి సైదిరెడ్డి, దున్న బాబు, చిన్న, తిరుమల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**మిర్యాలగూడ, జూలై 03(తీన్మార్ న్యూస్):**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం, మాల మహానాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావుకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని కార్పోరేట్ సంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీటిస్తున్నారని ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి, మరియు మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన విద్య.సంస్థలపై చర్యలు తీసుకోక పోవడాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యాహక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎల్కేజీ పిల్లవాడికి అడ్మిషన్ ఫీజు రూ.5300/- తీసుకుంటూ, పుస్తకాలకు రూ.5000/- తీసుకుంటున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నించారు. తక్షణమే తరగతి వారీగా తీసుకుంటున్న ఫీజుల వివరాలను అన్ని పాఠశాలల్లో నోటీసు బోర్డులపై ఉంచాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందాల శంబయ మాదిగ, చంద్రబాబు, శ్రీను, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

- ఆహార భద్రతా మరియు ప్రత్యేక తనిఖీ అధికారి కళ్యాణ్ చక్రవర్తి
- సహజ సిద్ధమైన రంగులను ఆహార పదార్థాల తయారీలో వాడాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 03(తీన్మార్ న్యూస్):**

ఆహార విక్రయదారులు వినియోగదారులకు కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రతా మరియు ప్రత్యేక తనిఖీ అధికారి డాక్టర్.కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు. బేకరీలు మరియు ఫాస్ట్ ఫుడ్ తయారీదారులు ఘాడమైన రంగులు వాడవద్దని, ఆహార తయారీ ప్రదేశాలలో పరిశుభ్రత పాటించాలని, వంటలు చేసేవారు వ్యక్తిగత పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా కోరారు. అనుమానిత నమూనాలను హైదరాబాదులోని నాచారం ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ లైసెన్స్ ని సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. బిర్యానీలలో సహజ రంగులు మాత్రమే వాడాలని, అసహజ సిద్ధమైన రంగులు పరిమితి దాటి వాడవద్దని సూచించారు. ఆహార పదార్థాల తయారీ దారులు వాటిపై గడువు తేదీ రాసి ఉంచుకోవాలని, నిర్ణీత సమయంలోనే ఉపయోగించే విధంగా చూడాలని అన్నారు. లైసెన్సు లేని వారికి 50 వేల నుంచి 5 లక్షల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు. నాసిరకం ఆహార పదార్థాలు మరియు కల్తీ నిర్ధారణ అయితే ఐదు లక్షల వరకు పెనాల్టీ తో పాటు అమ్మిన వారికి మరియు తయారీ సంస్థలకు కూడా జరిమానా తో పాటుగా ఐదు సంవత్సరాల శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. అనంతరం పలు ఆహార విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత అధికారి కృష్ణమూర్తి, లతీఫ్, తదితరులు ఉన్నారు.

## కుర్రారం మిల్క్ సొసైటీ చైర్మన్ గా పెంటపర్తి రాజిరెడ్డి



**రాజాపేట, జూలై 03(తీన్మార్ న్యూస్):**

మండలంలోని కుర్రారం గ్రామంలో సోమవారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్, డైరెక్టర్ ఎన్నికలు జరిగాయి. చైర్మన్గా పెంటపర్తి రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, డైరెక్టర్లుగా ఊట్కూరి సోములు, పాండవుల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ పాడి రైతులకు ప్రోత్సాహం అందించేలా పాల ధరలు పెంపు విషయాలపై అధికారులతో మాట్లాడి పాల రైతులకు అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల సహకార సంఘం సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కొక్కు దేవేందర్ యాదవ్

**వేములవాడ:**

గంభీరావుపేట మండల కేంద్రమునకు చెందిన అంబటి మల్లయ్య అనే గొర్రెల కాపరి కి చెందిన 50 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్ యాదవ్ సోమవారం మల్లయ్య ను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అంబటి మల్లయ్య ను ఆదుకోవాలని షీప్ అండ్ గోట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తో కోక్కు దేవేందర్ యాదవ్ ఫోన్ లో మాట్లాడి బాధిత గొర్రెల కాపరి ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. అంబటి మల్లయ్య కు సుమారుగా అయిదు లక్షల నష్టం వాటిల్లిందని కొక్కు దేవేందర్ యాదవ్ తెలిపారు. పశువైద్య అధికారి చనిపోయిన గొర్రెలను పంచనామా చేశారు.

# తాడిచెట్టుపై నుండి పడి కల్లు గీత కార్మికుడు మృతి





**వలిగొండ, జూలై 03(తీన్మార్ న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, గొల్లపల్లి గ్రామంలో కల్లుగీత కార్మికుడు కమ్మగోని స్వామి తండ్రి రాజయ్య(58) ఇతను రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు పై నుండి కింది పడి చనిపోయారు. స్వామి భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రభాకర్ తెలిపారు. రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో కలుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వామి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్వామికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆర్థికంగా ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గౌడ్ అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి గాజుల ఆంజనేయులు గౌడ్, కోశాధికారి పలుసం స్వామి గౌడ్, గ్రామ అధ్యక్షుడు కర్నాటి సైదులు గౌడ్, గంగాపురం నరసింహా, కాసుల సాయిలు, గంగాపురం కిష్టయ్య, గంగాపురం వెంకటేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి ఫలాలు రావాలంటే బిజెపిని గెలిపించండి

**మంచిర్యాల :**

బిజెపి చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని 170 కాలనీలో నిర్వహించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడుతూ. ఆదిలాబాద్ లో అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే కుటుంబంలోనే జరిగింది అని అన్నారు. పట్టణంలోని మురికివాడల్లో కనీస వసతులు లేక ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. అభివృద్ధి ఫలాలు రావాలంటే బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు. రఘుపతి, రత్నాకర్ రెడ్డి, గంగారెడ్డి, స్వామి రెడ్డి, ఆత్రం సాయి, నవీన్ ముదిరాజ్, భూమేష్, సాయి రాజేష్, ధోని జ్యోతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరా దేవి ఆలయాన్ని దర్శించుకున్న జడ్పీటిసి

**బోథ్ :**

గురు పూర్ణిమను పురస్కరించుకుని మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పౌరదేవి ఆలయాన్ని సోమవారం నేరడిగొండ జడ్పిటిసి అనిల్ జాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే బంజారా ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ రామారావు మహారాజ్ సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి

**నిర్మల్ :**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఖానాపూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంతో పాటు ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ఆరేపల్లి ప్రత్యేక పూజలు

**మానకొండూరు :**

గురుపూర్ణిమ సందర్భంగా బెజ్జంకి మండల కేంద్రంలో గల సాయిబాబా దేవాలయంలో సోమవారం మానకొండూర్ మాజి ఎంఎల్ ఏ, ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పోచయ్య, నాయకులు మల్లేశం, నర్సయ్య, మోహన్ రెడ్డి, సుదీర్ రెడ్డి, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, నర్సింహాచారి, మానాల రవి, ఆంజనేయులు, మధు, శ్రీనివాస్, శంకర్, లింగారెడ్డి, జాగిరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ, బీసీ భవన ప్రారంభోత్సవం

- పాల్గొనున్న పలువురు ముఖ్య నాయకులు

**భువనగిరి, జూలై 03(తీన్మార్ న్యూస్):**



మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉదయం 11:00 గంటలకి తెలంగాణ తొలి అమరుడైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆవిష్కరించనున్నట్లు తాజ్పూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యెగ్గె మల్లేష్ కురుమ, శాసనమండలి సభ్యులు, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎలిమినేటి సందీప్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్, నోముల భగత్ శాసనసభ్యులు నాగార్జునసాగర్, కేపీ వివేకానంద గౌడ్ శాసనసభ్యులు కుత్బుల్లాపూర్, కంచర్ల రామకృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫిష్ అండ్ గొట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, గెల్లు శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కామ్య మల్లేష్ కురుమ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గవ్వల నరసింహులు కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు, కౌడె పోషయ్య కురుమ కార్పొరేటర్ పీర్జాదిగూడ, తదితరులు పాల్గొనున్నారు.

## సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం

**కరీంనగర్ :**

సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇందులో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా లో జెయింట్ కలెక్టర్ ను సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ నాగరాజు నాయక్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు భూక్య గోవర్ధన్ నాయక్ భూక్య శంకర్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బందు గిరిజన బీమా, ప్రత్యేక ఎస్టి కమిషన్ సన్, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి, గృహలక్ష్మి పథకం ద్వారా పది లక్షల రూపాయలు కేటాయించాలి, గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామ పంచాయతీగా గుర్తించాలని ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని సేవాలాల్ సేన చేసినటువంటి డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కలెక్టరేట్ల ముట్టడి చేస్తామని అదేవిధంగా ప్రగతి భవన్ కూడా ముట్టడి చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు ఇస్లావత్ రాహుల్ నాయక్, తిరుపతి నాయక్, రాజు నాయక్, బుడక నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా విజయం

లార్డ్స్ వేదికగా జరిగిన యాషెస్ రెండో టెస్టులో ఇంగ్లండ్ పై 43 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో 5 మ్యాచ్ సిరీస్లో 2-0 ఆధిక్యంలోకి ఆసీస్ దూసుకెళ్లింది. 371 భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 327 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(155) పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. తన జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. 114/4 వద్ద ఐదో రోజు బ్యాటింగ్ మొదలెట్టిన ఇంగ్లడ్ జట్టు అదనంగా మరో 213 పరుగులు చేసి ఆలౌటైంది. ఇంగ్లండ్ బ్యాటర్లలో స్టోక్స్ తో పాటు బెన్ డకెట్ (83) రాణించారు. ఇక ఆసీస్ బౌలర్లలో ప్యాట్ కమ్మిన్స్, హాజిలవ్వుడ్, మిచెల్ స్టార్క్ తలా: 3 వికెట్లు సాధించగా.. గ్రీన్ ఒక్క వికెట్ పడగొట్టాడు. అంతకుముందు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 416 పరుగులకి ఆలౌట్ కాగా ఇంగ్లండ్ 325 పరుగులకి ఆలౌట్ అయ్యింది.. అనంతరం తొలి ఇన్నింగ్స్లో 91 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న ఆస్ట్రేలియా, రెండో ఇన్నింగ్స్ 279 పరుగులకి ఆలౌట్ అయ్యింది. దీంతో ఇంగ్లండ్ ముందు 371 లక్ష్యాన్ని ఆసీస్ ఉంచింది. ఇక ఇరు జట్లు మధ్య మూడో టెస్టు జూలై 6 నుంచి లీడ్స్ వేదికగా జరగనుంది.



## వన్డే ప్రపంచకప్‌కు శ్రీలంక అర్హత



భారత్ వేదికగా జరగనున్న వన్డేప్రపంచకప్-2023కు శ్రీలంక క్వాలిఫై అయింది. ఐసీసీ వన్డే ప్రపంచకప్-2023 క్వాలిఫయర్స్‌లో శ్రీలంక మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆదివారం జింబాబ్వేతో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో శ్రీలంక ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 32.2 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్(57 బంతుల్లో 56బీ 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ, రజా (31) పరుగులతో రాణించారు. మిగతా ఆటగాళ్లు క్రెయిగ్ ఎర్విన్ (14), ర్యాన్ బర్ల్ (16), బ్రాడ్ ఎవాన్స్ 14, ఎల్ జోంగ్వే (10), డబ్ల్యూ మసకద్జా (4), , మాధేవెరే (1), నగరవ(0), ముజరబానీ(0), జె గుంబీ(0) పరుగులు చేయడంలో విఫలమయ్యారు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 4 వికెట్లతో చెలరేగగా.. మదుషంక 3 వికెట్లు, పతిరణ 2 వికెట్లు సాధించారు. అనంతరం 166 స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 33.1 ఓవర్లలో కేవలం వికెట్ మాత్రమే నష్టపోయి ఛేదించింది. లంక బ్యాటర్లలో ఓపెనర్ నిస్సంక(101) అజేయ శతకంతో ఆకట్టుకన్నాడు. అతడితో పాటు కరుణరత్నే(30), కుసాల్ మెండిస్ (25) పరుగులతో రాణించారు.

## జానీ బెయిర్‌స్టో రనౌట్..

**ఆసీస్ జట్టుపై విమర్శలు**



లార్డ్స్ వేదికగా జరుగుతున్న యాషెస్ రెండో టెస్టులో ఆసీస్ గెలుపొందింది. కాగా ఈ మ్యాచ్‌లో సెకెండ్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో రనౌట్‌పై సర్వత్ర చర్చ జరుగుతోంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో 52 ఓవర్ వేసిన కామెరూన్ గ్రీన్ బౌలింగ్‌లో ఆఖరి బంతిని బెయిర్ స్టో వెనుక్కి విడిచిపెట్టాడు. ఈ క్రమంలో బంతి కీపర్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత ఓవర్ ముగిసిందని భావించిన జానీ బెయిర్‌స్టో.. క్రీజును వదిలి ముందుకు వచ్చాడు. దీన్ని గమనించిన వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ బంతిని స్టంప్స్‌కు త్రో చేసి రనౌట్‌కి అప్పీల్ చేశాడు. అయితే బెయిర్‌స్టో కనీసం కీపర్‌కి కానీ, అంపైర్‌కీ కానీ సిగల్ ఇవ్వకుండా క్రీజు దాటడంతో థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. ఇక బెయిర్‌స్టో రనౌట్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చనడుస్తోంది. ఇంగ్లండ్ ఫ్యాన్స్, జానీ బెయిర్‌స్టో రనౌట్‌ని క్రీడాస్ఫూర్తిగా విరుద్ధమని.. ఆస్ట్రేలియా రనౌట్ అప్పీల్‌ను ఉపసంహరించుకోకపోవడంపై అభిమానులు మండిపడుతున్నారు. కొంత మంది ఆసీస్‌కు ఇది అలవాటే అని, ఛీటర్స్ అని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. అదే విధంగా స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు కూడా ఛీటర్స్ అంటూ గట్టిగా అరిచారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ మారింది.

## ఆసియా క్రీడలకు ఇషా సింగ్

తెలంగాణ యువ షూటర్, జూనియర్ ప్రపంచకప్ చాంపియన్ ఇషా సింగ్ ఆసియా క్రీడలకు ఎంపికైంది. సెప్టెంబర్ 23 నుంచి చైనాలోని హౌంగ్జౌలో జరుగనున్న ఆసియా క్రీడలకు భారత రైఫిల్ సంఘం (ఎన్ఆర్ఏఐ) ఆదివారం జట్టను ప్రకటించింది. పిస్టల్ షూటింగ్ విభాగంలో ఇషా సింగ్ జట్టులో చోటు సాధించింది. ఆసియా క్రీడల్లో పోటీపడనున్న షూటింగ్ బృందంలో ఇషా సింగ్ అత్యంత పిన్న వయస్కురాలు. మహిళల ఎయిర్ పిస్టల్ విభాగం, 25 మీటర్ల మహిళల స్పోర్ట్స్ పిస్టల్ విభాగం సహా ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఇషా సింగ్ చోటు దక్కించుకుంది. భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ సైతం ఆసియా క్రీడల్లో పంచ్ విసరనుంది. తెలంగాణ స్టార్ మహ్మద్ హుసాముద్దీన్ గాయంతో ఆసియా క్రీడలకు దూరం కాగా.. తెలంగాణ సూపర్‌స్టార్ నిఖత్ జరీన్ మహిళల 50 కేజీల విభాగంలో ఆసియా స్వర్ణం కోసం పోటీపడనుంది.



## అదరగొట్టిన నీరజ్ చోప్రా.. అగ్రస్థానం సొంతం?

టోక్యో ఒలంపిక్స్ లో బంగారు పథకాన్ని గెలిచి ఇక 130 కోట్ల భారత ప్రజల గౌరవాన్ని నిలబెట్టిన నీరజ్ చోప్రా గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. జావలిన్ త్రో విభాగంలో అతను అద్భుతమైన ప్రతిభను కనబరిచి..గోల్డ్ మెడల్ సాధించాడు. ఒలంపిక్స్ లాంటి విశ్వవేదికపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసాడు అని చెప్పాలి. అయితే కేవలం ఒలంపిక్స్ మాత్రమే కాదు ఆ తర్వాత అతను ఆడిన ప్రతి వేదికపై కూడా సత్తా చాటుతూనే వస్తూ ఉన్నాడు. అంతేకాదు తన రికార్డును తానే బ్రేక్ చేసుకుంటూ ముందుకు సాగుతూ ఉన్నాడు అని చెప్పాలి. ఇక ఇటీవల డైమండ్ లీగ్ లో కూడా మరోసారి నీరజ్ చోప్రా తన సూపర్ ఫామ్ను కొనసాగించాడు. జావలిన్ త్రో విసిరి మరోసారి అగ్రస్థానంలో నిలిచాడు. గాయం నుంచి కోలుకొని ఈ టోర్నీ ద్వారా పునరాగమనం చేసాడు నీరజ్ చోప్రా. ఈ క్రమంలోనే ఇటీవలే టోర్నీలో భాగంగా జావలెన్ ను 87.66 మీటర్లు విసిరి నెంబర్ వన్ స్థానంలో నిలిచి విజేతగా అవతరించాడు అని చెప్పాలి. హేమా హేమీలు బరిలో నిలిచిన ఈ పోటీలో నీరజ్ తొలి ప్రయత్నం లోనే విఫలమయ్యాడు. అయితే రెండో ప్రయత్నంలో 83.52 మీటర్లు, మూడో ప్రయత్నంలో 85.04 మీటర్లు విసిరాడు నీరజ్ చోప్రా. అయితే నాలుగో ప్రయత్నంలో మళ్లీ విఫలమైన నీరజ్ చోప్రా ఐదో ప్రయత్నంలో మాత్రం 87.66 మీటర్లు విసిరి ఒక్కసారిగా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇకపోతే రెండో స్థానంలో నిలిచిన జర్మనీకి చెందిన వేబర్ 87.03 మీటర్లు విసరగా.. మూడో స్థానంలో నిలిచిన జాకబ్ వార్లిచ్ 86.13 మీటర్లు విసిరాడు. %ఖ్ఝుుస్త్రు% ఈ ఏడాది ఖతార్లో జరిగిన దోహా డైమండ్ లీగ్ లో టోర్నీలో అగ్రస్థానానికి చేరుకున్న నీరజ్ చోప్రా.. తర్వాత కండర గాయంతో పావో నూర్మి ఈవెంట్ కు దూరమయ్యాడు. ఇక ఇటీవల రీఎంట్రీలో అదరగొట్టాడు. అగ్రస్థానంలో నిలిచిన నీరజ్ చోప్రాకి అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు.



## ఆసియా కప్ షెడ్యూల్

**విడుదలకు ముహూర్తం ఫిక్స్..**




ఆసియా కప్ 2023కి సంబంధించి షెడ్యూల్ ఇప్పటి వరకు రాలేదు. అయితే, ఆ తర్వాత జరగాల్సిన ప్రపంచకప్ 2023 షెడ్యూల్ వచ్చేసింది. ఆసియా కప్ షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు వేదికలను ఖరారు చేసేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ పాకిస్థాన్, శ్రీలంకలతో చర్చలు జరుపుతోంది. వేదికల కారణంగా ఆసియా కప్ 2023 షెడ్యూల్ ఆలస్యం అవుతోందంట. అయితే, ఈవారం వీటిపై క్లియరెన్స్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. పాకిస్థాన్‌లో లాహోర్, శ్రీలంకలో దంబుల్లా మ్యాచ్‌లకి ఆతిథ్యం ఇచ్చేందుకు ఫేవరెట్‌గా పరిగణిస్తున్నారు. గతంలో శ్రీలంక నుంచి కొలంబో ఎంపికైంది. అయితే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాన్ మార్చారని తెలుస్తోంది. అయితే ఈ వారంలోగా శ్రీలంక వేదికలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందంట. 'ఇన్‌సైడ్‌స్పోర్ట్'తో బీసీసీఐ అధికారి ఒకరు మాట్లాడుతూ, "కొన్ని చివరి నిమిషంలో ఇంకా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంది. తాత్కాలిక షెడ్యూల్ సభ్యులతో మాట్లాడారు. ఈ వారంలోగా విడుదల కావాలి. రుతుపవనాల కారణంగా కొలంబోలో సమస్య ఉంది. కొలంబోలో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ జరుగుతుందని మేం ఆశిస్తున్నాం. కానీ, వర్షం సమస్య కావచ్చు' అని తెలిపాడు. హైబ్రిడ్ మోడల్ కింద, పాకిస్తాన్ నాలుగు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తుంది. మిగిలిన అన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో జరుగుతాయి. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆసియా కప్ 2023 టోర్నీ ఆగస్టు 31న మొదలు కానుంది. సెప్టెంబర్ 17 వరకు జరగనుంది. శ్రీలంకలో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. అయితే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. హైబ్రిడ్ మోడల్‌కు సంబంధించి పాకిస్తాన్ కొత్త ఛైర్మన్ జకా అష్రఫ్ ప్రశ్నలు లేవనెత్తారు. జకా అష్రఫ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "మొదటి విషయం ఏమిటంటే, నేను గతంలో హైబ్రిడ్ మోడల్‌ను తిరస్కరించాను. ఎందుకంటే నేను దానిని అంగీకరించలేదు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ బోర్డు దీనిని పాకిస్థాన్‌లో నిర్వహించాలని నిర్ణయించింది' అంటూ చెప్పుకొచ్చాడు. బీసీసీఐ అధికారి మాట్లాడుతూ, "హైబ్రిడ్ ప్లాన్‌ను మార్చే ప్రశ్నే లేదు. హైబ్రిడ్ మోడల్‌ను అభ్యర్థించింది %ూజదీ% అని మర్చిపోవద్దు. ప్రతి కొత్త అధ్యక్షుడి.. ఆయన వైఖరిని మార్చుకోవచ్చు. కానీ, అది ఒక వ్యక్తి ఇష్టానుసారం పని చేయదు. లాజిస్టిక్స్, బ్రాడ్‌కాస్టర్‌లు, ఇతర విషయాలతోపాటు ప్రమేయం ఉంటుంది" అని ప్రకటించాడు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM